
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
రాజన్న సిరిసిల్ల
బుధవారం | 9-8-2017





ముస్తాబాద్ ఠాణాలో టీఆర్ఎస్ నాయకులు

బహిరంగ చర్చకు
పోలీసు బ్రేక్..

- టీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్
- నాయకుల మధ్య వాగ్వాదం
- అవినీతి ఆరోపణలే టార్గెట్
- ముస్తాబాద్‌లో టెన్షన్ టెన్షన్

◆ ముస్తాబాద్

20

కొలిక్కివస్తున్న
నేరెళ్ల కథ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

నేరెళ్ల బాధితులకు
అండగా ఉంటాం..

- ఇలాంటి ఘటన జరగాలని ఎవరూ కోరుకోరు..
- ప్రజలు దయతలచి అధికారం అప్పగించారు
- ఇసుక మాఫియా అంటే సహించం
- ప్రజలకు నన్ను దూరం చేసేందుకు టూరిస్టు పార్టీల ప్రయత్నం
- నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు
- పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

◆ వేములవాడ

8



నేరెళ్ల ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది. లోక్‌సభ మాజీ స్పీకర్ వచ్చి బాధితులను పరామర్శించడంతో ఈ ఘటన జాతీయ స్థాయిలో దుమారం రేగింది. దళితులను పోలీసులు చిత్రహింసలు చేశారని మానవహక్కుల సంఘం సభ్యులు విచారించారు. పలు పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. స్వయానా మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో ఈ ఘటన జరగడంతో ప్రతిపక్షాలు ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తిపోశాయి. కేటీఆర్, కేసీఆర్, ప్రభుత్వం తరఫున ఇన్నాళ్లు ఎలాంటి భరోసా బాధితులకు అందలేదు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని ఈరోజు బెయిల్‌పై విడుదలై వేములవాడలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని వైద్యసాయం అందిస్తామని భరోసా కల్పించారు. ఘటనపై విచారించి బాధ్యులపై చర్య తీసుకుంటామని బాధితులకు హామీ ఇవ్వడంతో నేరెళ్ల కథ సుఖాంతమైనట్టే కనిపిస్తోంది.

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

◀ వేములవాడ ఆసుపత్రిలో నేరెళ్ల బాధితులను పరామర్శిస్తున్న మంత్రి కేటీఆర్

9

- 36 రోజులుగా జిల్లాలో రాజకీయ వేడి
- అన్ని పక్షాలు.. బాధితుల పక్షాన కదిలాయి..
- హింసించే అధికారం ఎవరిచ్చారని బాధితుల వేదన
- బాధిత కుటుంబాలను ఆదుకుంటాం... నివేదిక మేరకు పోలీసులపై చర్యలు
- మంత్రి కేటీఆర్ భరోసా... చర్యలపై ఉత్కంఠ

వేములవాడ ఆసుపత్రి వద్ద హైడ్రామా..

- మీడియాను అనుమతించని పోలీసులు

◆ వేములవాడ

9

- జిల్లాలోని విద్యాసంస్థల బంద్ ప్రశాంతం
- ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేటలో పొన్నం అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ ధర్నా..

◆ సిరిసిల్ల టౌన్

పొన్నం దీక్ష భగ్నంపై
నిరసన..



గంభీరావుపేటలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

4



ఎస్సారెస్పీకి పునరుజ్జీవం..

- రివర్స్ పంపింగ్ ద్వారా ఎగువకు 'కాళేశ్వరం' నీరు
- కీలకంగా మారనున్న వరదకాలువ
- రేపు పనులకు శంకుస్థాపన, పోచంపాడ్‌లో సభ

8

మరోమారు ఉత్తమ గ్రామ
పంచాయతీగా చందుర్తి

- ఉత్తమ సేవలకు గానూ పంచాయతీకి ఇది నాలుగో అవార్డు
- 20న తిరుపతిలో ప్రదానం

◆ చందుర్తి

9



అంతర్జాతీయ స్థాయికి

సీఎస్‌కేఐ క్రీడాకారులు

● ఒలింపిక్స్ లక్ష్యంగా అకాడమీ ఏర్పాటు
● సీఎస్‌కేఐ ఇండియా చీఫ్ ఈ శ్రీనివాస్



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఇండియా (సీఎస్‌కెఐ) క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటూ అనేక పతకాలు సాధిస్తున్నారని సీఎస్‌కేఐ ఇండియా చీఫ్, అంతర్జాతీయ కరాటే కోచ్ ఈ శ్రీనివాస్ అన్నారు. ఒలంపిక్స్ లక్ష్యంగా జిల్లాకు సీఎస్‌కెఐ అకాడమిని తెచ్చామని ఈ అకాడమిలో 36 మంది క్రీడాకారులకు ప్రత్యేకంగా ఒలంపిక్స్ స్థాయి శిక్షణను ఇస్తున్నామని, మహిళల ఆత్మ రక్షణ క్రీడగా కరాటే ప్రశంసలు అందుకుంటుందని ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

శ్రీనివాస్: జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటూ మంచి ప్రతిభను చాటుతున్నారు. జిల్లాలో 45 సంవత్సరాలుగా అనేక మంది కరాటే మాస్టర్లు శిక్షణ అందిస్తున్నారు. జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ నేషనల్ అకాడమీ నుంచి ఈ అంజనా, కె రాజా, ఎస్ శృతి, జి శ్వేత, ఎండి ఉమర్, సిహెచ్ సతీష్ అంతర్జాతీయ స్థాయిల్లో పాల్గొంటూ అనేక పతకాలను సాధించారు.

ఆంధ్రజ్యోతి: కరాటే శిక్షణతో ఎలాంటి లాభాలు ఉన్నాయి?

శ్రీనివాస్: కరాటేను 5 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు వరకు కూడా నేర్చుకోవచ్చు. కరాటే శిక్షణతో మానసికంగా, ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండొచ్చు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి ఒత్తిడినైనా ఎదుర్కొనే ధైర్యం సాహసం ఈ కరాటేతో లభిస్తాయి. ప్రత్యేకంగా బాలికలు, మహిళలకు ఆకతాయిల నుంచి తమను తాము రక్షించుకునే క్రీడగా కరాటే ఉపయోగపడుతుంది.

ఆంధ్రజ్యోతి:సీఎస్‌కేఐ జాతీయ అకాడమీ ఉద్దేశ్యం ఏమిటి?

శ్రీనివాస్: 2020, 2024 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని క్రీడాకారులను ఒలంపిక్స్‌కు ఎంపిక చేసే ఉద్దేశ్యంతో సీఎస్‌కెఐ అకాడమీని జిల్లాకు తీసుకు వచ్చాము. సీఎస్‌కేఐ ఇండియా చీఫ్‌గా, అంతర్జాతీయ స్థాయి కోచ్‌గా ఎంపిక చేసిన 36 మంది క్రీడాకారులకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శిక్షణ అందిస్తున్నాం. సీఎస్‌కేఐ అకాడమీ నుంచి క్రీడాకారులు 15 దేశాల్లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

శ్రీనివాస్: నేను చిన్నతనం నుంచి కరాటే క్రీడాకారుడిగా ఎదిగాను. అనేక జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొన్నాను. కరాటేపై మక్కువతో కరాటే మాస్టర్‌గా కొనసాగుతున్నాను. 17 సంవత్సరాలుగా కాంటినెంటల్ బుడోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఇండియా మార్షల్ ఆర్ట్స్ అకాడమిని స్థాపించి వందల మంది కరాటే క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నాను. ఇప్పటి వరకు 67 మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాను. ప్రస్తుతం సీఎస్‌కేఐ ఇండియా చీఫ్‌గా కొనసాగుతున్నాను.

ఖేల్

అథ్లెటిక్స్‌కు... మహర్దశ



● అంబేద్కర్ స్టేడియంలో రూ. 7 కోట్లతో సింథటిక్ ట్రాక్
● ఖేలో ఇండియా పథకం కింద మంజూరు
● అంబేద్కర్ స్టేడియంలో ఏడాదిలోగా నిర్మాణం



కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్‌కు మహర్దశ పట్టనుంది. జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలపై జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు తమ సత్తాను చాటునున్నారు. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ కృషి ఫలితంగా జిల్లాకు సింథటిక్ ట్రాక్ మంజూరయ్యింది. ఏడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే సింథటిక్ ట్రాక్‌ను కేంద్రప్రభుత్వం ఎంపీ వినోద్‌కుమార్ చొరవతో ఖేలో ఇండియా స్కీం కింద కరీంనగర్‌కు మంజూరు చేసింది. ఇక జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కూడా అంబేద్కర్ స్టేడియం వేదిక కానుంది. దీంతో జిల్లా క్రీడాధికారులు, క్రీడాకారులు తమ హర్షాన్ని ప్రకటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ గచ్చిబౌళి తర్వాత కరీంనగర్ సింథటిక్ ట్రాక్ కలిగిన జిల్లా రెండో స్థానంలో నిలువనుంది.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌స్టేడియంలో సింథటిక్ ట్రాక్ నిర్మించనుండడంతో జిల్లా క్రీడాకారులతో పాటు, ప్రాంతీయ క్రీడా పాఠశాల్లో శిక్షణ పొందుతున్న దాదాపు 250 మంది క్రీడాకారులు ఈ ట్రాక్‌తో ప్రయోజనం పొందనున్నారు. జిల్లాలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటుతో అనేక మంది క్రీడాకారులు ఇక నుంచి అంతర్జాతీయ స్థాయి శిక్షణను పొందే అవకాశం ఉంది. ఈ ట్రాక్‌పై శిక్షణ పొందే క్రీడాకారులకు కీళ్ల నొప్పులు, మడిమనొప్పులు, జాయింట్ నొప్పులు రావు. దీంతో క్రీడాకారులు అనేక నైపుణ్యాల్లో శిక్షణ పొందే అవకాశం ఉంది. జిల్లాలోని అనేక మంది క్రీడాధికారులు, క్రీడాకారులు సింథటిక్ ట్రాక్ నిర్మాణంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మరిన్ని నిధులు వెచ్చిస్తాం

● ఎంపీ బి వినోద్ కుమార్



జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో 7 కోట్ల రూపాయల వ్యయంతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను నిర్మిస్తున్నాం. హైదరాబాద్ గచ్చిబౌలి తర్వాత కరీంనగర్‌లోనే ఈ సింథటిక్ ట్రాక్‌ను నిర్మించడం ఆనందంగా ఉంది. ఈ ట్రాక్‌తో జిల్లా క్రీడాకా రులు అథ్లెటిక్స్‌లో పోటీలకు ఎంపి కయ్యే అవకాశం ఉంది. జిల్లాలో క్రీడల అభివృద్ధి మరిన్ని నిధులను తెప్పిం చేందుకు కృషి చేస్తాం.

క్రీడాకారులకు గొప్ప అవకాశం

● నందెల్లి మహిపాల్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి



జిల్లాలో ఎంపీ వినోద్‌కుమార్ చొరవతో ఏడు కోట్ల రూపాయలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ని ర్మించడం హర్షించదగ్గ విషయం. ఈ ట్రాక్ నిర్మాణంతో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటేందుకు అవకాశం వచ్చింది. గచ్చిబౌలి తర్వాత సింథటిక్ ట్రాక్‌ను జిల్లా కేంద్రానికి మంజూరు చేయించడం అభినందనీయం. ఇది క్రీడాకారులకు గొప్ప అవకాశం. కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్‌నే అనేక మంది క్రీడాకారుల కళ.

నూతన క్రీడాకారులకు సువర్ణావకాశం..

● సర్ధార్ బిషన్‌సింగ్, జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు



కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్ నిర్మాణం నూతన క్రీడాకారులకు సువర్ధ అవకాశం. ఈ ట్రాక్‌పై అత్యుత్తమ శిక్షణను పొంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగవచ్చు. మాకు సరైన ట్రాక్, శిక్షణ లేకపోవడంతో జాతీయ క్రీడాకారులు గానే మిగిలిపోయాం. ఈ సింథటిక్ ట్రాక్‌తో జిల్లా క్రీడారంగం పేరు జాతీయ స్థాయిలో నిలవనుంది.

జిల్లా క్రీడాకారులు ఒలింపిక్ స్థాయికెదగాలి...

● జి స్వర్ణ, ఎఎస్ఐ జాతీయ క్రీడాకారిణి



కరీంనగర్‌కు సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌ను మంజూరు చేయించిన ఎంపీ వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు. ఈ ట్రాక్‌పై జిల్లా క్రీడాకారులు సాధన చేసి ఒలింపిక్ స్థాయికి ఎదగాలి. జిల్లా క్రీడా పతకాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎగుర వేయాలి. అథ్లెటిక్స్‌లో ఉత్తమ శిక్షణనందించేందుకు కోచ్‌లను నియమించాలి.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం
సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం



3 ఆర్స్‌కే కాదు... ఆటలకూ సమయమివ్వాలి

● ఎస్ రమేశ్, పీఈటీ జిల్లా పెటా సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను చదవడం, రాయడం, అవగాహన కల్పించడం అనే మూడు అంశాల్లో పూర్తి స్థాయిలో తీర్చిదిద్దడం కోసం చివరి 3 పీరియడ్‌లను 3 ఆర్స్‌కు కేటాయించారు. మొత్తం 60 పని దినాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు టైంటేబుల్‌ను సిద్ధం చేశారు. దీంతో ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడలకు, క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎస్‌జీఎఫ్ క్రీడలను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఈ 3 ఆర్స్‌తో ఈ సంవత్సరం ఇక ఆటలకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు 3 ఆర్స్‌తోపాటు ఆటలూ ముఖ్యమే. అందుకు క్రీడలకు కూడా సమయాన్ని కేటాయించాలి. ఉన్నత పాఠశాల స్థాయిలో క్రీడ పరికరాలను కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులను నేరుగా పాఠశాలలకు పంపించాలి.జిల్లాలోని అనేకఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఆటలకు దూరం అవుతున్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులనుప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలి. ఎస్‌జీఎఫ్ క్రీడలను మండల, జోన్, జిల్లా స్థాయిల్లో నిర్వహించాలి.ప్రతిభగల క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అందించాలి.



ఉద్యోగి వాయిస్

కాంగ్రెస్ పాలనలోనే దేశం వెనుకబడి పోయింది..

● బీజేపీతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది ● బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు



వెంకటాపూర్‌లో మాట్లాడుతున్న సుగుణాకర్‌రావు

ఎల్లారెడ్డిపేట : ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలోనే భారత దేశం పూర్తి స్థాయిలో అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందని, ఎన్నో స్కాంలు, కుంభకోణాలు ఆ పాలనలో జరిగాయని, ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం జైలు పాలైన చరిత్ర కాంగ్రెస్‌కే దక్కిందని భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పోల్సాని సుగుణాకర్ రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం మండల బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సుగుణాకర్‌రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుతో పాటు సుష్మాస్వరాజ్ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ రాష్ట్రాన్ని తాము సైతం అభివృద్ధి చేస్తుంటే కేవలం కేసీఆర్ ప్రభుత్వమే అన్నీ చేస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పప్పులో ఉప్పేసి పొత్తుకూడినట్లుగా కేసీఆర్ మాటలు ఉన్నాయని విమర్శించారు. ప్రధానమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రానికి విడుదల చేస్తున్నా వాటిపై కేవలం కేసీఆర్ పేరునే ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏదో స్వంత ఆస్థులు ఇచ్చినట్లుగా ప్రచార ఆర్భాటాలు చేసుకోవడం నీతి మాలిన చర్యగా అభివర్ణించారు.

రానున్న కాలంలో గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్, సిరిసిల్లలో మంత్రి కేటీఆర్‌లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఈ తండ్రీ కొడుకులిద్దరూఓటమి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నియంతృత్వ వైఖరి విడనాడినప్పుడే పాలన ప్రజలవద్దకు చేరుతుందని ఆహంకార పూరితంగా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు. బడుగు బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నోరు మెదపక పోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలోనూ కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని రాష్ట్ర అభివృద్ధి లోనూ మోడీ సర్కార్ మమేకవవుతుందన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ప్రవేశపెడితే కేసీఆర్ ప్రభుత్వం కేవలం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కేసీఆర్ బొమ్మలతోనే ప్రచారం చేయడం జరిగిందన్నారు. 18రాష్ట్రాల్లో భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉందని 2019లో తెలంగాణలో అధికారాన్ని చేపడతామన్నారు.

మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానాలో ఏవిధమైనటువంటి ఎన్నికల హామీలివ్వకున్న ప్రజాసంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు బీజేపీ రూపొందించిందన్నారు. ఆ దిశగా తెలంగాణలోనూ అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమం కోసం నిరంతరం బీజేపీ పాటుపడుతుందన్నారు. వీఐపీలకు ఉండే బుగ్గకార్ల సంస్కృతిని ప్రధాన మంత్రి తీసివేసి అందరూ సమానమనే రీతిలో సూచించాడన్నారు. కార్యకర్తలు వారధిలా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

ఈ సందర్భంగా వెంకటాపూర్, అగ్రహారంకు చెందిన వందమంది యువకులు పొన్నాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా వారికి స్వాగతించి సుగుణాకర్‌రావు కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, రాగుల రామ్‌నాథ్, జిల్లా అధికారప్రతినిధి దేవేందర్‌రెడ్డి, బుగ్గారెడ్డి, కంచర్ల పర్శరాములు, మానుక కుమార్, చల్ల సత్యంరెడ్డి, గాల్‌రెడ్డి, దూస శ్రీనివాస్, నాగరాజు, జగన్, గోగూరి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో

ప్రవేశానికి కౌన్సెలింగ్

జగిత్యాల టౌన్ : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్లు జగిత్యాల గిరిజన సంక్షేమ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్, పెద్దపెల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలోని అర్హతగల విద్యార్థులు ఈ నెల 10న ఉదయం 9గంటల నుంచి కౌన్సెలింగ్‌ను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న శ్వేత హోటల్ పక్కన ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఇదివరకే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు, దరఖాస్తు చేసుకోని వారు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 9490864547 నంబర్‌లో సంప్రదించాలన్నారు. కళాశాలలో బీఎస్సీ ఎంపీసీ, బీఎస్సీ ఎంపీసీఎస్, బీఎస్సీ బీజడ్సీ, బీఎస్సీ మైక్రో బీజడ్సీ, బికాం, బికాం కంప్యూటర్, బిఏ హెచ్‌ఈపీ, బిఏ హెచ్‌పీజి కోర్సులలో ప్రవేశాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం



షేక్ నజీర్

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణానికి చెందిన షేక్ నజీర్ (40) అనే ఆటో డ్రైవర్ అదృశ్యమయ్యాడని కుటుంబీకులు మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందని టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్ ప్రాంతంలో అద్దెకు ఉంటూ నజీర్ ఆటో నడుపుతూ భార్య, నలుగురు పిల్లలను పోషిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంట్లో నుంచి వెళ్లిపోయిన నజీర్ రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఆందోళనకు గురై గాలింపులు చేపడుతున్నారు. మంగళవారం ఉదయం తంగళ్లపల్లి మండలంలోని చింతల్‌ఠాణా, గోపాల్‌రావుపల్లె గ్రామాల మధ్య ఉన్న గుట్టల వద్ద ఏపీ 15వై 3341 అనే నెంబర్ గల ప్యాసింజర్ ఆటో ఉండడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్వాధీనం చేసుకున్న ఆటోలో నజీర్‌కు చెందిన ఆధార్‌కార్డు ఉండడంతో కుటుంబీకులను సంప్రదించారు. నజీర్ కనిపించడం లేదని భార్య షహీదాతపస్సీ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

మార్కెట్ యార్డులో కౌన్సిలర్ భర్త వీరంగం

- **పోలీసులకు ఫిర్యాదు చేసిన మ్యాక్స్ సొసైటీ సభ్యుడు**
- **పంచాయతీలో క్షమాపణ చెప్పించిన బీజేపీ నాయకులు**
- **సద్దుమణిగిన వివాదం**

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండు రోజుల క్రితం కౌన్సిలర్ భర్త తన అనచరులతో కలిసి వీరంగం సృష్టించగా మ్యాక్స్ సొసైటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీజేపీ నాయకులు మంగళవారం పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి వీరంగం సృష్టించిన వ్యక్తితో క్షమాపణలు చెప్పించడంతో వివాదం సద్దుమణిగింది. పట్టణంలోని ఓ వార్డు కౌన్సిలర్ భర్త తన అనుచరులతో కలిసి ఆదివారం రాత్రి మార్కెట్ యార్డులోకి వాచ్‌మెన్‌ను బెదిరించి వెళ్లారు. మార్కెట్ యార్డులో ఉన్న గోదాములలో మ్యాక్స్ సొసైటీకి చెందిన వస్త్రాలను లారీల్లో నింపుతుండగా హమాలీలు అడ్డుకోవడంతో పాటు దొంగమాల్ అంటూ అక్కడే ఉన్న సొసైటీ సభ్యులతో గొడవకు దిగినట్లు తెలిసింది. గతంలో కూడా రెండుసార్లు గట్టాలు మాయమయ్యాయని వీరిపైనే అనుమానం ఉందంటూ మ్యాక్స్ సొసైటీల అడక్ కమిటీల ఆధ్వర్యంలో 11 మంది సభ్యులు సోమవారం సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలర్ భర్తతో పాటు అతని అనుచరులపై ఫిర్యాదు చేశారు. దీంతో అప్రమత్తమైన కౌన్సిలర్ భర్త బీజేపీ నాయకులను ఆశ్రయించాడు. మంగళవారం బీజేపీ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ జిందం చక్రపాణిని కలిసి సొసైటీ సభ్యులతో పంచాయతీ జరిపి రాత్రి మార్కెట్ యార్డులోకి అనుమతి లేకుండా రావడం జరిగిందని క్షమించాలని అతనితో చెప్పించడంతో గొడవ సద్దుమణిగింది.

పదిరలో వివాహిత ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన పద్మ

ఎల్లారెడ్డిపేట : మండలంలోని పదిర గ్రామానికి చెందిర సూదమల్ల పద్మ(46) అనే వివాహిత మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకుందని ఎల్లారెడ్డిపేట ఎస్సై శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం కొన్ని సంవత్సరాల క్రితం ఆమె తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకోగా గతాన్ని మననం చేసుకుంటూ పద్మ గత కొంత కాలంగా తీవ్ర మానసిక క్షోభకు గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె కూడా అదేమాదిరిగా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలి భర్త విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయం, కరీంనగర్, జిల్లా : కరీంనగర్

ప్రాథమిక ప్రకటన

నెం. సి1/1101/2015-17 తేది : 08-08-2017

విషయము : కరీంనగర్ నగరపాలక సంస్థ - పారిశుధ్య విభాగము - నగరపాలక సంస్థను బహిరంగ మల విసర్జన రహిత నగరపాలక సంస్థగా ప్రకటించుట - అభ్యంతరములు, సలహాలు స్వీకరించుట గురించి.

పై విషయము గురించి సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా కరీంనగర్ నగరపాలక సంస్థను బహిరంగ మల విసర్జన రహిత నగరపాలక సంస్థగా ప్రకటించుటకు కరీంనగర్ నగరపాలక సంస్థ నందు మరుగుదొడ్లు లేని 387 గృహములకు **'స్వచ్ఛ భారత్ స్వచ్ఛ తెలంగాణ'** కార్యక్రమమునందు 387 మరుగుదొడ్లు నిర్మించడమైనది. ప్రస్తుతము ఎవరు కూడా బహిరంగ మల విసర్జన చేయడంలేదు. మరియు పట్టణమునందున్న పబ్లిక్ టాయిలెట్ల సంఖ్య 12 వాణిజ్య ప్రాంతాలకు మరియు ఇతర అవసరాల కొరకు పట్టణమునకు వచ్చే ప్రజల కొరకు వినియోగించబడుతున్నాయి.

అదేవిదముగా ప్రభుత్వ కార్యాలయముల యందు సిబ్బందికి సరిపడ మరియు పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు సరిపడ సంఖ్యలో మరుగుదొడ్లు కలవు. ఇట్టి విషయములో ప్రభుత్వ అధికారులు / ప్రధానోపాధ్యాయులు / ప్రిన్సిపల్ గార్ల ధృవీకరణ పత్రములు పొందడమైనది మరియు 50 డివిజన్‌ల కార్పొరేటర్ల నుండి తమ తమ డివిజన్లకు సంబంధించి ప్రతి ఒక్క ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్ల సదుపాయము కలదని, ఎవరు బహిరంగ మల విసర్జన చేయడం లేదు అని ధృవీకరణ పత్రములు పొందడం జరిగింది. అలాగే స్థలము ఉన్న ప్రతి ఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుమని సమాచారము అన్ని డివిజన్ మహిళ సమాఖ్యల యందు చర్చించి తీర్మాణమును పొందడమైనది. వీటితో పాటు డివిజన్‌ల వారిగా సమాచారామును ఓడియఫ్ డివిజన్ కమిటీ వారి ముందు కూడా ఉంచి బహిరంగ మలవిసర్జన రహిత డివిజన్‌లుగా తీర్మాణమును పొందడమైనది.

పై తీర్మాణాలను అనుసరించి కరీంనగర్ నగరపాలక సంస్థను ప్రాథమికంగా బహిరంగ మల విసర్జన రహిత పట్టణముగా ప్రకటించనైనది.

కావున ఇట్టి విషయమునందు అభ్యంతరాలు గాని సలహాలు గాని ఉన్నచో ఈ ప్రకటన ప్రచురించిన 15 రోజులలోగా అనగా తేది : 23-08-2017 లోపు వ్రాత పూర్వకముగా కమీషనర్ నగరపాలక సంస్థ కార్యాలయమునకు అందించవలెను. అందిన సలహాలు సూచనలు, అభ్యంతరాలు పరిశీలించిన పిదప నగరపాలక సంస్థను బహిరంగ మల విసర్జన రహిత పట్టణముగా ప్రకటించబడును.

సం/- కమీషనర్
నగరపాలక సంస్థ-కరీంనగర్

ప్రభుత్వ వైఖరి సమర్థనీయం కాదు

ఇల్లంతకుంట : మెడికల్ కళాశాల కావాలని ప్రజల ఆకాంక్షల మేరకు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ నిరాహారదీక్ష చేపడితే ప్రభుత్వం అనుసరించిన వైఖరి సమర్థనీయం కాదని కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాశం రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్‌ను తీర్చవలసిన ప్రభుత్వం అర్ధరాత్రి దీక్షను భగ్నం చేయడం అమానుషమన్నారు. పోలీసులతో ఉద్యమాలను అణచలేమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. సిద్దిపేటకు మెడికల్ కళాశాలను ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అంతకంటే పెద్దదైన ఉమ్మడి కరీంనగర్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వవలసి ఉందన్నారు.

నీచ రాజకీయాలు మానుకోవాలి

● టీఆర్‌ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు మనోజ్

సిరిసిల్ల టౌన్ : తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వంపై నీచ రాజకీయాలు మానుకోవాలని టీఆర్‌ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు మనోజ్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చేనేత రంగం, నేత కార్మికుల అభివృద్ధి కోసం చేనేత రంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో మంత్రి కేటీఆర్ ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. సిరిసిల్ల చేనేత రంగాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశంతో బతుకమ్మ చీరల తయారీ చేయిస్తూ కార్మికులకు ఉపాధిని కల్పిస్తున్నారని అన్నారు. సామాజిక మాధ్యమాల వల్ల కొత్త విషయాలు తెలుసుకోవాలని ప్రజలకు మేలు జరిగే విధంగా వ్యవహారించాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు మహమూద్, రాపెల్లి దినేష్, కోడూరి కృష్ణ, మధు, సాజిద్, తదితరులు పాల్గొన్నారు

మహిళకు రక్తదానం

సిరిసిల్ల టౌన్ : పట్టణానికి చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు కల్లూరి రాజు రక్త దానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను రక్షించాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలానికి చెందిన భాగ్యలక్ష్మి ప్రాణాపాయ స్థితిలో ఉండగా అత్యవసరంగా ఆమెకు ఏ పాజిటివ్ రక్తం అవసరం పడింది. సమాచారం అందుకున్న టీఆర్‌ఎస్ నాయకుడు కల్లూరి రాజు వెంటనే స్పందించి మహిళకు రక్త దానాన్ని చేశాడు. ప్రజా సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలను అందుకున్న రాజు ఇప్పటికీ 35 సార్లు రక్తదానం చేసి ప్రశంసలు అందుకున్నాడు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

ముస్తాబాద్ : మండల కేంద్రంలో మంగళవారం ఎస్‌జీఎఫ్ క్రీడలను మండల విద్యాధికారి అశోక్‌రావు ప్రారంభించారు. ఎస్‌జీఎఫ్ క్రీడల్లో భాగంగా మొదటి రోజు బాలికల విభాగంలో సినియర్, జూనియర్‌లకు క్రీడాపోటీలను నిర్వహించారు. ఖోఖో పోటీల్లో సినియర్ విభాగంలో ఆవునూర్ ప్రభుత్వ పాఠశాల విన్నర్ కాగా ముస్తాబాద్ బాలికల పాఠశాల రన్నరప్‌గా నిలిచింది. జూనియర్ విభాగంలో ఆవునూన్ విన్నర్ కాగా ముస్తాబాద్ బాయ్స్ స్కూల్ రన్నరప్‌గా నిచిచారు. కబడ్డీలో నామాపూర్ విన్నర్ కాగా కొండాపూర్ రన్నరప్‌గా నిలిచింది. వాలీబాల్ విభాగంలో ముస్తాబాద్ బాయ్స్ స్కూల్ విన్నర్ కాగా, చీకోడ్ పాఠశాల రన్నర్‌గా నిలిచింది. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం విఠల్‌నాయక్, పీఈటీలు మోయినోద్దీన్, రాందాస్, నరేశ్, ధర్మపురి, ప్రభాకర్, సురేశ్,స్టాలిన్‌లు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లో భారీ రజక బహిరంగసభ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : దేశంలో రజకులు 18 రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో ఉన్నారని మిగతా 11 రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో చేర్చడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని ఇందులో భాగంగా సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో భారీ రజక బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఢిల్లీలో ముస్తాబాద్ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్‌తో పాటు మార్ల ఉప్పలయ్య, కొలిపాక రాములు, రవీందర్, వెంకట్రావులు వివిధ ఎంపీలను బహిరంగ సభకు ఆహ్వానించారు. ఢిల్లీలో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయతో పాటు ఎంపీ రాజేష్ దివాకర్‌లను కలిసి ఆహ్వానించారు.

పరామర్శించడం కాదు.. నష్టపరిహారం చెల్లించాలి

● జిల్లా పరిరక్షణ సమితి ఆర్గనైజర్ ప్రవీణ్‌కుమార్

సిరిసిల్ల రూరల్ : నేరెళ్ల సంఘటన జరిగి నెల రోజులు గడిచిన తర్వాత స్థానిక మంత్రి కేటీఆర్, ఎంపీ వినోద్‌కుమార్‌లు బాధితులు గుర్తు వచ్చారని వారిని దొంగచాటుగా పరామర్శించడం కాదు ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిరక్షణ సమితి ఆర్గనైజర్ జాల్గం ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంగలు పడ్డాకా ఆరు నెలలుగా కుక్కలు మొరిగినట్లు చెందంగా అధికార పార్టీ నాయకులు పని తీరు ఉందని అన్నారు. నెల రోజుల తర్వాత మొసలికన్నీరు కారుస్తూ బాధితులను వేములవాడ ఆసుపత్రిలో మంత్రి కేటీఆర్, ఎంపీ వినోద్‌కుమార్‌లు పరామర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసులు నీరుగార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం తరుపున బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు బాధిత కుటుంబాలతో పాటు చనిపోయిన కుటుంబాలకు రూ 10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పరిరక్షణ సమితి నాయకులు కట్కం రాజశేఖర్, గుగ్గిళ్ల శ్రీకాంత్‌గౌడ్, రవీందర్‌గౌడ్, మునిగెల రాజులు పాల్గొన్నారు.

పొన్నం అరెస్టును నిరసిస్తూ

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

● సిరిసిల్ల, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్‌లో రాస్తారోకో ● గంభీరావుపేటలో సీఎం దిష్టిబొమ్మ దహనం

జిల్లాలోని పలు మండలాల్లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ నాయకులు, ఎన్‌ఎస్‌యూఐ విద్యార్థులు చేసిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది.

సిరిసిల్ల టౌన్ : కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయాని డిమాండ్ చేస్తూ పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేస్తూ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎన్‌ఎస్‌యూఐ, కేకే విద్యార్థి సేన జిల్లాలోని విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు బంద్ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎదుట ప్రభుత్వం, పోలీసుల తీరును నిరసిస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నంకు మద్దతుగా, అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. బంద్‌కు సహకరించిన విద్యా సంస్థలకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా నాయకుడు అహ్మద్ అమీర్‌ఖాన్, కేకే విద్యార్థి సేన అధ్యక్షుడు మునిగెల రాజు, నాయకులు మోసిన్, ఆసీఫ్, వంశీ, హరీష్, రాహూల్, శరత్, రఘు తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లలో కళాశాల ఎదుట నిరసనలు చేస్తున్న నాయకులు

ఇల్లంతకుంట : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేపట్టిన దీక్షను భగ్నం చేయడాన్ని నిరసిస్తూ ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకుడు అంతగిరి వినయ్‌కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ నిరాహారదీక్ష చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పవన్, సుధాకర్, అమర్, సంతు, బిగుళ్ళ విజయ్, శ్రీధర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట (సిరిసిల్ల రూరల్) : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో చేసి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎగదంటి స్వామి అనిల్, రాజ్‌వీర్, శ్రీనివాస్, నాగయ్య, రాజు, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

ముస్తాబాద్ : ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను మూడో రోజు భగ్నం చేసినందుకు గాను ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ముస్తాబాద్ లక్ష్మీపతి, రుట్ల మహేశ్‌రెడ్డి, చాడ శ్రీనివాస్, విష్ణు తదితరులు ధర్నాకు దిగారు. మంగళవారం రాజీవ్ కూడలిలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా విద్యాసంస్థలు బంద్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుపాకుల శ్రీనివాస్ ,ఆగ్రారం కిషన్, ఫయీజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై కార్యకర్తలు రాస్తారోకో చేశారు. నిరవదిక దీక్ష చేపట్టిన పొన్నం దీక్షను ప్రభుత్వం భగ్నం చేయడం కుట్రపూరితమైన చర్య అని నాయకులు బండారి బాల్‌రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డిలు అన్నారు. రాస్తారోకోలో నాయకులు కదిరె శ్రీనివాస్‌గౌడ్, కరికె శ్రీను, పందిర్ల లింగంగౌడ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, గుర్రపు రాములు, దేవచంద్రం, గఫార్, శ్రీనివాస్, బుచ్చిలింగు సంతోష్‌గౌడ్, బాబు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'సమస్యలను పరిష్కరించాలి'

సిరిసిల్ల టౌన్ : రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో నెలకొన్న వివిధ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి కొండయ్య అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూళ్లలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బందిని నోటిఫికేషన్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని కోరారు. మోడల్ స్కూళ్లలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం వర్తింపజేసి, ప్రాన్ నెంబర్‌ను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి సురేష్, జిల్లా కార్యదర్శి జి శ్రీనివాస్, నాయకులు బాల కృష్ణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో టౌన్ పోలీస్‌స్టేషన్

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణ పోలీస్‌స్టేషన్ నూతన భవనంలో ఆధునిక హంగులను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న టౌన్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి పరిశీలించారు. అంతేకాకుండా నూతన పోలీస్‌స్టేషన్ భవనంలో ఏర్పాటు చేస్తున్న నూతన కంప్యూటర్ విధానాన్ని పరిశీలించారు. అంతేకాకుండా సిబ్బందితో మాట్లాడి నిర్మాణాలపై సూచనలు అందించడంతో పాటు స్టేషన్ ఆవరణం చుట్టూ పూల మొక్కలను నాటించి నందనవనంగా తయారు చేయాలని కోరారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితుల సైతం ఎస్పీ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట టౌన్‌సీఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ శ్రీధర్, ఎస్‌ఐలు, సిబ్బంది ఉన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎస్పీ

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టీయూ ధర్నా

గంభీరావుపేట (సిరిసిల్ల రూరల్) : కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం సమస్య రాష్ట్ర పరిధిలోని ఉంటుందని ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి సీపీఎస్ ఉద్యోగుల ఆందోళనను విరమింపజేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి దయానంద్ డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దయానంద్ మాట్లాడుతూ వామపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలవుతుందని అన్నారు. మన రాష్ట్రంలో కూడా అదే విధానాన్ని అమలు చేయడంతో పాటు ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. రూ. 398 వేతనంతో పని చేసిన స్పెషల్ టీచర్లకు పని చేసిన కాలానికి నేషనల్ ఇంక్రితమెంట్ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శనిగారం భాస్కర్, నారాయణ, జి శ్రీనివాస్, ఎస్ మహేష్, భాస్కర్, నాగరాజు, రామచంద్రం, భరత్, బాలఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



గంభీరావుపేటలో ధర్నా చేస్తున్న ఎస్టీయూ సభ్యులు

జయశంకర్ సార్ జయంతి

ముస్తాబాద్ : మండల కేంద్రంలోని శ్రీ మిత్రా డిగ్రీ కళాశాలలో ప్రైవేటు లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మల్లారపు సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. మంగళవారం టీఎల్‌ఎఫ్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టీఎల్‌ఎఫ్ నాయకులు అజీమ్‌పాషా, సీహెచ్ ప్రసాద్, కె మహేశ్, ఎన్ దేవరాజు, సీహెచ్ శ్రీనివాస్, బి శ్యామల, ఆర్ లావణ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన శ్రీ శారద విద్యార్థులు

సిరిసిల్ల టౌన్ : కేంద్ర ప్రభుత్వ మెరిట్ స్కాలర్‌షిప్‌కు సిరిసిల్ల పట్టణంలోని శ్రీశారద జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపికైన విద్యార్థులు వి మనోజ్‌కుమార్, రెజ్వానా, అల్వాల సోనీలను కళాశాల యాజమాన్యం అభినందించి ఎంపికైన విద్యార్థులకు డిగ్రీలో నెలకు రూ వెయ్యి, పీజీలో నెలకు రూ 2వేలు స్కాలర్‌షిప్‌లు వస్తాయని తెలిపారు.

రేషన్ షాపులకు ఈ-పాస్ మిషన్లు పంపిణీ

కోనరావుపేట : కోనరావుపేట రేషన్ షాపు డీలర్లకు జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌బాషా, డీఎస్‌వో పద్మ మంగళవారం అందజేశారు. కోనరావుపేటలో 35 రేషన్ షాపు డీలర్లు ఉండగా ఈ-పాస్ మిషన్లను అన్ని షాపులకు అందజేశారు. రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి ఈ-పాస్ మిషన్ల ద్వారానే రేషన్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. కానీ రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించి జీతాలను ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌ది అసమర్థ పాలన

- నేరెళ్ల ఘటనతో చీకటి రోజులు మొదలయ్యాయి
- ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి
- పొన్నం అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ రాస్తారోకో


వేములవాడ బ్రిడ్జి వద్ద రాస్తారోకో చేస్తున్న నాయకులు


బోయినపల్లిలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


చందుర్తిలో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ టౌన్ : రాష్ట్రంలో టీఆర్ఎస్ అసమర్థ పాలనను కొనసాగిస్తోందని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం చేపడుతున్న ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేసి అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తు వేములవాడ పట్టణంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పి నలుగురి చేతిలో బందీగా మార్చిందన్నారు. సీఎం కేసీఆర్ కరీంనగర్‌ను లండన్ మాదిరిగా మారుస్తానని జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి మెడికల్ కళాశాలను సిద్దిపేటకు తరలించడం శోచనీయమన్నారు. పొన్నం ప్రభాకర్ న్యాయమైన డిమాండ్‌తోనే ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. టీఆర్ఎస్ పాలన రాచరీక పాలన కొనసాగిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో పోలీసు పాలన కొనసాగుతుందని దానికి నిదర్శనం నేరెళ్ల ఘటనే సాక్ష్యం అని అన్నారు. అమాయక ప్రజలను పోలీసులు చిత్రహింసలు పెడుతు వేధించడం ప్రజలు అంత సులువుగా మర్చిపోరన్నారు. నేరెళ్ల ఘటనతో తెలంగాణలో చీకటి రోజులు మొదలయ్యాయని ప్రభుత్వంలో వణుకుపుట్టిందని అన్నారు. పొన్నం చేపట్టిన ఆమరణ నిరాహర దీక్ష ఆసుపత్రిలో కొనసాగిస్తున్నాడని ఆయనకు ఏమైన జరుగుతే తెలంగాణ మొత్తం ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్మికులు, కర్షకులు, రైతులు ప్రజల తరుపున పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం రాజు, చిలువేరి శ్రీనివాస్, చిలుక రమేష్, ఎలిజబెత్, బొందిళ్ల మహేష్, కోమురయ్య, రాఘవరెడ్డి, శీలం విజయ్, పోతు అనిల్, ముద్రకోల క్రాంతి, గంజి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

● సీఎం దిష్టిబొమ్మ దహనం

బోయినపల్లి : పొన్నం ప్రభాకర్ దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంబ లక్ష్మిరాజం మాట్లాడుతూ మెడికల్ కళాశాల కోసం న్యాయపోరాటం చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను భగ్నం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేకే ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. ఈ కార్యక్రమంలో మానువాడ సింగిల్‌విండో చైర్మన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాబు, మల్లయ్య, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

● చందుర్తిలో రాస్తారోకో..

చందుర్తి : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారంటూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాస్తారోకో చేపట్టారు. యువజన కాంగ్రెస్ నాయకులు నాగం కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో వెంటనే ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని అన్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, నాయకులు భీమరాజు కనకరాజు, ఇందూరి మధు, బొజ్జ లింగయ్య, శ్రీనివాస్, పర్శరాములు పాల్గొన్నారు.

● పొన్నం అరెస్టు అప్రజాస్వామికం

కోనరావుపేట : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కోనరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చేపూరి గంగాధర్ అన్నారు. కోనరావుపేటలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మెడికల్ కాలేజీని కరీంనగర్‌కు మంజూరు చేయాలని పొన్నం ప్రభాకర్ చేస్తున్న నిరాహార దీక్షను భగ్నం చేసి అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. దమ్ముంటే టీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నందుగౌడ్, భూమేశ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

‘సీపీఎస్‌ను రద్దు చేయాలి’..


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

చందుర్తి : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు వికృతి లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం సాయంత్రం ర్యాలీగా తరలివెళ్లి తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్, టీపీటీఎఫ్, బీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుర్ర సదానందం, రాజేశ్వర్‌రావు, మొగిలి లక్ష్మణ్, వంగ తిరుపతి, పర్శరాములు, ముఖేష్, చంద్రయ్య, సురేష్, మహేష్ పాల్గొన్నారు.

‘పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి’

కోనరావుపేట : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జంగిటి రాజు అన్నారు. కోనరావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ కోనరావుపేట మండల కేంద్రంలో 9న నిరసన ధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో డీటీఎఫ్, టీపీటీఎఫ్, బీటీఎఫ్ నాయకులు కృష్ణారెడ్డి, అనిల్ ఉన్నారు.

‘బహిరంగ సభను విజయవంతం చేయాలి’

బోయినపల్లి : ఎస్సారెస్పీకి పునర్జీవం తెచ్చేందుకు పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బోయినపల్లి జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య అన్నారు. వారు బోయినపల్లిలో మంగళవారం వేర్వేరుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, ఎంపీటీసీలు సంది సంపత్‌కుమార్, పిట్టల రమేశ్, ఏఎంసీ డైరెక్టర్లు గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, నగేశ్, నాయకులు సువీన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట : ఎస్సారెస్పీ పునర్జీవన సభను విజయవంతం చేయాలని కోనరావుపేట టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, సెస్ డైరెక్టర్ దేవరకొండ తిరుపతి కోరారు. కోనరావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సారెస్పీ పునర్జీవన సభ నిజామాబాద్ జిల్లాలో ఈ నెల 10న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో మాందాల శ్రీనివాస్, యాస రాజయ్య, కుమార్, శంకర్‌గౌడ్, ముష్పం జీవన్‌గౌడ్, సతీశ్‌గౌడ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులకు ఆటంకం కలిగించొద్దు : ఆర్డీవో

బోయినపల్లి : ఫోర్‌లైన్ బ్రిడ్జి నిర్మాణ పనులకు అడ్డుగా ఉన్న ఇళ్లను వెంటనే తొలగించాలని సిరిసిల్ల ఆర్డీవో పాండురంగ అన్నారు. మంగళవారం ఫోర్‌లైన్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆర్డీవో పరిశీలించారు. అనంతరం శాభాష్‌పల్లి గ్రామాన్ని సందర్శించి బ్రిడ్జి నిర్మాణానికి ఆటంకం కలిగించొద్దన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి : ఎంఈవో

వేములవాడ టౌన్ : గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలని వేములవాడ ఎంఈవో కోయలకారి సురేష్ అన్నారు. వేములవాడ మండలం హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో రూరల్ ఎస్‌జీఎఫ్ క్రీడలను మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమరాణి, పీడి హామీద్, జగన్, అంజయ్య, లక్ష్మణ్, సర్పంచ్ గోర్రె రాజవ్వ, ఉపసర్పంచ్ శేఖర్ తదితరులు వున్నారు.

‘విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి’

చందుర్తి : గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ అన్నారు. మండలంలోని బండపెల్లి గ్రామస్తులు మంగళవారం తమ గ్రామానికి విద్యుత్ నూతన లైన్‌ను మంజూరు చేసినందుకు సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ లక్ష్మణ్, గంగపుత్ర సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్


మాట్లాడుతున్న బీజేపీ నేత ఆది శ్రీనివాస్

రుద్రంగి : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘ భవనంలో మంగళవారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశం బీజేపీ మండల అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ అధ్యక్షతన జరిగింది. బీజేపీ మండల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆది శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బీజేపీని బలోపేతం చేయడానికి జాతీయ స్థాయిలో, రాష్ట్రంలో, జిల్లాలో, మండలాల్లో మూడు మాసాలకు ఒకసారి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని దీని ద్వారా మండలంలో ప్రజా మస్యలపై పోరాటం చేయవచ్చన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెల్కల తిరుపతి, సంతోష్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, చిన్నారెడ్డి, అల్లూరి అశోక్‌రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, మహేశ్, రవి, పెద్ద వెంకట్‌రెడ్డి, మహిపాల్, దాసు, బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

నిధుల స్వాహాపై విచారణ

బోయినపల్లి : మండలంలోని తడగొండ గ్రామంలో స్వశక్తి సంఘాల నిధుల స్వాహాపై మంగళవారం ఐకేపీ అధికారులు విచారణ జరిపారు. గ్రామంలోని 14 సంఘాలకు చెందిన రూ. 12 లక్షల పొదుపు సొమ్మును సీఏ బాబు నిధులను బ్యాంకులో జమ చేయకుండా స్వాహా చేశాడు. ఈ విషయంపై పత్రికల్లో రావడంతో ఐకేపీ జిల్లా ఏరియా కోఆర్డినేటర్ నర్సయ్య, డీఎంజీ సూదుల రాజు గ్రామంలో విచారణ జరిపారు. సీఏ నిధులను స్వాహా చేసినట్లు నిర్ధారణ కావడంతో డబ్బులు చెల్లించేందుకు రెండు నెలల గడువు ఇచ్చారు. ఈ విచారణలో ఐకేపీ ఏపీఎం నర్సయ్య, సిబ్బంది, స్వశక్తి సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

‘ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి’


మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

చందుర్తి : ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మర్రిగడ్డ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ఆటాపాట కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కొడిమ్యాల సత్యనారాయణ, ఏపీవో అరుణ, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, రాంచందర్‌రావు, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఎడమల శ్రీధర్‌రెడ్డి బృందం, కమ్మరి తిరుపతి, గుగ్గిళ్ల పర్శరాములు, గడ్డం దేవయ్య, కాయితోజు ప్రవీణ్, గడ్డం శ్రీనివాస్, కొడుమోజు లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డులో మద్యం తాగిన హమాలీల తొలగింపు

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్‌యార్డులో మద్యం తాగిన ఇద్దరు హమాలీలను విధుల్లో నుంచి తొలగించామని మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి తెలిపారు. మార్కెట్ యార్డులో ప్రస్తుతం మ్యాక్స్ సొసైటీలకు గోదాములను అద్దెకు ఇచ్చామని తెలిపారు. మార్కెట్ యార్డులో పని చేసే కార్మికులే మ్యాక్స్ సొసైటీకి సంబంధించిన పనులను చేస్తున్నారని అన్నారు. ఆదివారం రాత్రి లారీ డ్రైవర్‌లతో కలిసి మద్యం తాగినన ఇద్దరు హమాలీలను గుర్తించి వారిని విధుల్లోంచి తొలగించామని తెలిపారు. విధులపట్ల నిర్లక్ష్య ధోరణి పనికిరాదని అన్నారు.

‘అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూంలు కేటాయించాలి’

ఇల్లంతకుంట : అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు సావనపెల్లి రాకేష్ ఒక ప్రకటనలో కోరాడు. ఎన్నిక సమయంలో టీఆర్ఎస్ ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఎస్సీలు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాలు వెనుకబడిపోయాయని విమర్శించారు.

రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

ఇల్లంతకుంట : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలు కాపాడటానికి ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ అయిలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, సెస్‌డైరెక్టర్ రమణారెడ్డిలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైశ్యభవనంలో మంగళవారం అధ్యక్షుడు గొడుగు తిరుపతి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ నిజమాబాద్ జిల్లా పోచంపాడులో ఈనెల 10న సమావేశం జరుగనుందని, దీనికి సీఎం కేసీఆర్ హాజరవుతున్నందున అన్ని గ్రామాల నుంచి రైతులను తరలించాలని సూచించారు. సమావేశంలో టీఆర్ఎస్ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య, సర్పంచ్‌లు మామిడి సంజీవ్, మ్యాకల శ్రీనివాస్, పల్లెశ్రీలతరాజశేఖర్, చొప్పరి శ్రీధర్, ఎంపీటీసీలు కోయ్యడ భాస్కర్, రొండ్ల తిరుపతిరెడ్డి, నాయకులు చల్ల నారాయణ, మాధవరెడ్డి, మీసరగండ్ల అనీల్‌కుమార్, ఉడుతల వెంకన్న, భూమయ్య, గుండ వెంకటేశం, కొమురయ్య, గజ్జెల రాజశేఖర్, చొప్పరి ఆంజనేయులు, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, కనుకయ్య, లక్ష్మన్‌లతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక

సిరిసిల్ల టౌన్ : జాతీయ స్థాయి యోగా పోటీలకు తంగళ్లపల్లి మండలానికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో తెలంగాణ యోగా కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడో రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన సదా అఖిల, బస్వాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన పసుపుల ప్రణయ్‌లు జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన అఖిల, ప్రణయ్‌లను జిల్లా విద్యాధికారి రాధాకిషన్ నగదు బహుమతి, మెమోంటోలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. జాతీయ స్థాయిలో రాణించడానికి ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంచందర్‌రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరోత్తం రెడ్డి, మల్లేశం, ఎస్ఎంసీ చైర్మన్ బాలయ్య, శిక్షకులు ఉప్పల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఉద్యమ సెగతోనే దిగివచ్చిన కేటీఆర్

ఎల్లారెడ్డిపేట : నేరెళ్ల ఉద్యమ సెగతోనే మంత్రి కేటీఆర్ దిగివచ్చి బాధితులను పరామర్శించారని ఓయూ జేఏసీ నాయకులు అందె క్రిష్ణ, ముక్క రమేశ్ మాదిగలు అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరెళ్లలో నెల క్రితం జరిగిన సంఘటనపై ఏమాత్రం పట్టించుకోని కేటీఆర్ వేములవాడలో ఉన్న బాధితులను గుట్టుచప్పుడు కాకుండా వచ్చి పరామర్శించడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా ఎస్పీ ఇతర పోలీసు అధికారులపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని జాతీయ స్థాయిలో ఈ ఘటనకు నిరసన వ్యక్తమవుతున్నా నోరుమెదపని మంత్రి కేటీఆర్ హుటాహుటిన బాధితులను పరామర్శించడం కేవలం రాజకీయ ప్రయోజనాలకోసమేనని విమర్శించారు. బడుగు, బలహీన బిడ్డలపై ఆయనకు ఏలాంటి ప్రేమలేదని ఇప్పటికైనా ఇసుక మాఫియాను నిలుపుదల చేయించకపోతే ఓయూ జేఏసీ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అందె దేవరాజ్, దరువు శ్రీనివాస్, మహేశ్, ఈశ్వర్, చందు, ప్రశాంత్ పాల్గొన్నారు

పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

● అణిచివేత ధోరణితో వ్యవహరిస్తున్నారు ● కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ : ప్రజాస్వామ్య పద్ధతిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పీసీసీ ఉపాధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను భగ్నం చేసిన పోలీసులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సిరిసిల్ల కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని ఈనెల 5వ తేదీ లోపు ఎన్‌వోసీ ఇవ్వకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని పొన్నం ప్రభాకర్ ప్రభుత్వానికి అల్టీమెట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. మూడు సంవత్సరాలుగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిర్లక్ష్య వైఖరిని చూపుతుందని మండిపడ్డారు. ఈనెల 5న పీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ ప్రజాస్వామ్య పద్ధతిలో ఆమరణ దీక్షను ప్రారంభించగా సోమవారం తెల్లవారుజామున పోలీస్ వ్యవస్థ వచ్చి దీక్షను భగ్నం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని అన్నారు. పోలీసుల చర్యలను నిరసిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూనే ఆసుపత్రిలో పొన్నం దీక్షను కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పొన్నం దీక్షను చేస్తుంటే నాటి రజాకార్ల మాదిరిగా వేల మంది పోలీసులు దీక్షను భగ్నం చేస్తూ అరెస్టు చేయడం సరికాదని అన్నారు. మొన్న నేరెళ్ల సంఘటన ఇవ్వాళ్ల పొన్నం దీక్షతో టీఆర్ఎస్ ప్రభుత్వ గోడలు బీటలు పారుతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల గొంతులు నొక్కుతుందని, అనిచివేయాలన్న ధోరణిలో వ్యవహరిస్తోంని మండిపడ్డారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి దమ్ముంటే కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాత్రికి రాత్రి దొంగల్లాగా వచ్చిన పోలీసులు పొన్నం దీక్ష భగ్నం చేస్తూ అక్రమ అరెస్టును కాంగ్రెస్ ఖండిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో సెస్ మాజీ చైర్మన్ నాగుల సత్యానారాయణ, కౌన్సిలర్లు మడుపు శ్రీదేవి, బుర్ర నారాయణగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, నాయకులు నాయిని కిషన్, నాగుల సత్యం, కొండ ప్రతాప్, సబ్బని మోహన్, తాటికొండ శ్రీనివాస్, కిరణ్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు అమీర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు హన్మంతగౌడ్


బీజేపీలో చేరుతున్న యువకులు

ఇల్లంతకుంట : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెరుగు హన్మంతగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని రేపాక గ్రామంలో మంగళవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భగా హన్మంతగౌడ్ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ ఏఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. నేరెళ్ల ఘటనలో సీఎం స్పందించిన తీరు బాగాలేదన్నారు. వచ్చెనెలలో జరిగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. లేనట్లయితే బీజేపీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన తీసుకపోవాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా పలు గ్రామాల యువకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శులు సింగరి శ్రీనివాస్, బొడిగె తిరుపతి, నాయకులు దుద్దెడ రాజు, దెశెట్టి శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, భూంపెల్లి రవీందర్‌రెడ్డి, కిషన్‌గౌడ్, రొండ్ల మధుసూదన్‌రెడ్డి, రంగు రమేష్, శ్రవణ్‌రెడ్డి, దయ్యాల సురేష్, ఎల్లయ్య, యాదగిరిలతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : పిల్లలు బడికి పెద్దలు పనిలోకి నినాదంతో మారి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల బీవైనగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిల్లలను బడిలో చేర్పించాలంటూ ప్రచారం చేసింది. పిల్లలను పనిలోకి పంపించకుండా పెద్దలకు ఉపాధి కోసం మారి సంస్థ ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తస్లీమా, మారి సంస్థ ప్రతినిధులు రాజ్‌కుమార్, నరేష్, స్పందన, అంగన్‌వాడీ టీచర్లు సువర్ణ, వినోద, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లలో ర్యాలీ

మంచినీటి కోసం మహిళల ధర్నా..


బిందెలతో మహిళల ధర్నా

ముస్తాబాద్ : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మంచినీటి కోసం కాలనీవాసులు మంగళవారం ధర్నాకు దిగారు. దాదాపు పది రోజులుగా నీరు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మహిళలు మండిపడ్డారు. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. వెంటనే ఇందిరమ్మ కాలనీకి నీరు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో ఎల్లవ్వ, రజిత, మణెవ్వ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల ధర్నా


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

సిరిసిల్ల టౌన్ : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిరిసిల్ల, తంగళ్లపల్లి తహసీల్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్‌లకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు రాజేశ్వర్‌రావు, భూపాల్ రెడ్డి, ఎనగందుల రవి, తాళ్లపల్లి శ్రీధర్, రామనాథ్‌రెడ్డి, జక్కని నవీన్, సుధాకర్, సురేష్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు ఆడుతున్న 17 మంది అరెస్టు

ఆరు పందెం కోళ్లు, 17 మోటార్ బైక్‌లు, రూ.50,500 నగదు స్వాధీనం



నిందితుల అరెస్టు చూపిస్తున్న ఎస్పీ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : వెల్గటూర్ మండలం స్తంభంపెల్లిలో కోడి పందేలు ఆడుతూ పట్టుబడిన 17 మంది నిందితులను జిల్లా ఎస్పీ అనంత శర్మ మంగళవారం అరెస్టు చూపించారు. జగిత్యాలలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి శివారు ప్రాంతంలో పెద్ద ఎత్తున కోడి పందేలు ఆడుతున్నారు. దాదాపు 100 మందికి పైగా జనం ఆ పందేలను చూసేందుకు వెళ్లారు. అయితే ఎస్పీ అనంతశర్మకు సోమవారం సాయంత్రం కోడి పందేలు ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ఆయన ధర్మపురి సీఐ శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన వెల్గటూర్ ఎస్సై వెంకటేశ్వర్లును అప్రమత్తం చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు పోలీసులతో కలిసి కోడి పందేలు ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. దీంతో 17 మంది పట్టుబడగా, మరో 8 మంది పారిపోయారు. ఇందులో ఓ ఎంపీటీసీ కూడా ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వారి వద్ద నుంచి 16 సెల్‌ఫోన్‌లు, 17 మోటార్ సైకిళ్లతో పాటు రూ.50,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆరు పందెపు కోళ్ల పట్టుబడగా, మరికొన్ని పందెపు కోళ్లతో నిందితులు పారిపోయారు. రెండు కత్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. కోడి పందేలను హైకోర్టు నిషేధించిందని, సహజంగా సంక్రాంతి, దసరా పండుగ సందర్భంగా ఆడుతుంటారని, స్తంభంపెల్లికి ఆ చరిత్ర కూడా ఉందని ఎస్పీ అనంత శర్మ వెల్లడించారు. జంతువులను హింసించడం నేరమని, సెక్షన్ 9 1 బి కింద కేసు పెట్టడంతో పాటు గేమింగ్ యాక్ట్ కింద కూడా కేసు నమోదు చేశామని తెలిపారు. పారిపోయిన నిందితులను కూడా పట్టుకుంటామన్నారు.

ఈ సందర్భంగా కోడి పందేలు ఆడుతున్నవారిని పట్టుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

పెద్దపల్లిటౌన్: మండలంలోని రంగంపల్లి ఆర్టీఏ కార్యాలయం వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం జరిగిన సమయం సరిగ్గా తెలియరానప్పటికీ మొదటి వాహనం ఢీకొట్టగానే మహిళ మృతి చెంది రోడ్డుపై పడి ఉంది. రాత్రి వాహనాల రాక పోకలు ఎక్కువగా ఉండడంతో మరి కొన్ని వాహనాలు మహిళపై నుంచి పోవడంతో మృతదేహం నుజ్జునుజ్జయ్యింది. తెల్లవారు జామున అటువైపుగా వస్తున్న వ్యక్తి పెద్దపల్లి ఎస్‌ఐ జగదీష్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అవశేషాలను పెద్దపల్లి ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. మహిళకు సంబంధిన వారు ఎవరు రాలేదు. వయస్సు కూడా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. నడుముకు చిల్లర నాణేలు కట్టుకుని ఉన్నట్లు, రెండు జాకెట్లు వేసుకున్నట్లు గుర్తించిన పోలీసులు మతిస్థిమితం కోల్పోయిన మహిళగా ప్రకటించారు. బుధవారం ఉదయం వరకు శవాన్ని ఇక్కడే ఉంచి మహిళ తాలుకు వ్యక్తులు ఎవరు రాకపోతే నగరపంచాయతీకి అప్పగించి ఖననం చేయిస్తామని ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

మృతిపై పలు అనుమానాలు



ఆత్మహత్యకు పాల్పడ్డ అఖిల

ధర్మపురి: ధర్మపురి మండలంలోని పెద్దనక్కలపేట గ్రామపంచాయితీ పరిధిలో గల దుబ్బలగూడెంలో మ్యాకల అఖిల (16) అనే పదవ తరగతి విద్యార్థిని మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండల కేంద్రంలో గల కేజీబీవీలో చదువుతున్న అఖిల ఇటీవల జాండీస్‌తో బాధపడుతుండగా ఆగస్టు 1న తల్లి లక్ష్మి ఆసుపత్రిలో వైద్యం చేయించడం కోసం ఇంటికి తీసుకొచ్చింది. తల్లిదండ్రులు మంగళవారం గ్రామంలో కూలీ పనులకు వెళ్లారు. సాయంత్రం తల్లి లక్ష్మి ఇంటికి వచ్చి చూసే సరికి అఖిల ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెంది ఉంది. అఖిల మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రామక్రిష్ణ గ్రామానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. అఖిల మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్‌లో కాల్స్ డాటా సేకరిస్తున్నారు. రాత్రి వరకు ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

అటవీ ప్రాంతంలో చిరుతపులి కళేబరం

● పరిశీలించిన మెట్‌పల్లి సబ్ కలెక్టర్, ఫారెస్టు అధికారులు ● అనారోగ్యమే కారణమంటున్న అధికారులు



చిరుతపులి కళేబరాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులో గల అటవీ ప్రాంతంలోని చిన్నయ్య, పెద్దయ్య లొద్ది సమీపంలో మంగళవారం ఓ చిరుత పులి కళేబరం లభించింది. సంఘటన సమాచారం తెలుసుకున్న మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారుఖ్ అలీ, జిల్లా ఫారెస్టు అధికారి రమేశ్ హుటాహుటిన రాజేశ్వర్‌రావుపేటకు వచ్చి చిరుతపులి కళేబరాన్ని పరిశీలించారు. అనారోగ్యం కారణం వల్లే చిరుత పులి మరణించి ఉంటుందన్న అనుమానాలను అధికారులు వ్యక్తం చేశారు. మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులోని అటవీ ప్రాంతంలో గల చిన్నయ్య, పెద్దయ్య లొద్ది ప్రాంతంలో హరితహారం పనులను పర్యవేక్షించడానికి గ్రామ పంచాయతీ సెక్రటరీ తిరుపతి, ఈజీఎస్ ఫీల్డు అసిస్టెంట్ శ్రీనివాస్‌లు వెళ్లారు. ఆ సమయంలో చిన్నయ్య, పెద్దయ్య లొద్ది వద్ద అనుమానస్పదస్థితిలో సుమారు మూడు సంవత్సరాల వయస్సు గల ఓ చిరుత పులి కళేబరం పడిఉండడాన్ని గమనించారు. వెంటనే విషయాన్ని అధికారులకు అందించారు. ఫారెస్టు బీటు అధికారి సురేశ్ చేరుకొని పరిస్థితిని పరిశీలించి సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారులకు చేరవేశారు. వెంటనే మెట్‌పల్లి సబ్ కలెక్టర్, జిల్లా ఫారెస్టు అధికారి, పశువైద్యాధికారి మనీషా వచ్చి కళేబరాన్ని పరిశీలించారు. పంచనామా నిర్వహించి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కళేబరాన్ని హైద్రాబాద్‌లోని ప్రత్యేక ల్యాబ్‌కు తరలించి వివరాలు సేకరిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు వేసిన ఉచ్చులో చిక్కుకొని చిరుత మృతి చెంది ఉంటుందన్న అనుమానాలు సైతం చోటుచేసుకున్నాయి. ఈ ఘటనతో రాజేశ్వర్ రావుపేట శివారులో చిరుత కళేబరం లభించిడం స్థానికంగా కలకలం రేపింది. ప్రతినిత్యం ఈ పరిసర ప్రాంతంలో పలువురు వ్యవసాయ కూలీలు, రైతులు, పశువుల కాపరులు సంచరిస్తుంటారు. తొలిసారిగా చిరుత సంచారం వ్యవహారం వెలుగులోకి రావడం మండలంలో చర్చనీయాంశమైంది.

దాడి కేసులో ముగ్గురికి జైలుశిక్ష

కరీంనగర్ లీగల్: చిన్న తగదాలో ఒక వ్యక్తిని కర్రలతో కొట్టి గాయపర్చడంతో అతను చనిపోయిన నేరంలో నిందితులైన మంచినీల్ల సూర్యబాబు (35), మంచినీల్ల కుమారస్వామి (26), మంచినీల్ల లింగయ్య (55)లకు ఆరు నెలల జైలు శిక్ష ఒకొక్కరికి 25 వేల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎవి పార్థసారధి మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వెల్గటూర్ మండలం అంబారిపేటకు చెందిన బొర్లకుంట నర్సయ్య, కనకయ్యలు అన్నదమ్ములు.

వీరి ఇంటి వెనకాల భూమిని అదే గ్రామానికి చెందిన మంచినీల్ల లింగయ్య అతనికు మారులు సూర్యబాబు, కుమారస్వామిలుకొన్నారు. దానిలో పండ్ల చెట్లు పెట్టారు. ఆ చెట్లు పెద్దగై ఆ చెట్టు కొమ్మలు నర్సయ్య ఇంటిపైకి వచ్చాయి. దాంతో నర్సయ్య చెట్లకొమ్మలు కొట్టి వేయాలని పలుమార్లు లింగయ్య కుటుంబసభ్యులకు తెలిపినా ఫలితం లేకపోయింది. 2014 సెప్టెంబర్ 10న చెట్లకొమ్మలు నరకాలని తీవ్రంగా హెచ్చరించిన నర్సయ్య, కనకయ్యలపై లింగయ్య అతని కొడుకులు సూర్యబాబు, కుమారస్వామి కర్రలతో దాడి చేసి గాయపర్చారు. తీవ్ర గాయాలతో ఉన్న వారిని ఆస్పత్రికి తరలించగా నర్సయ్య చికిత్స పొందుతూ చనిపోయాడు.

ఈ సంఘటనపై మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదుపై వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేయగా పెద్దపల్లి సీఐ ప్రశాంత్‌రెడ్డి దర్యాప్తు జరిపారు.

గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

కోరుట్ల: గల్ఫ్ మోసాలకు పాల్పడుతూ అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను కోరుట్ల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నిందితుల అరెస్టు చూపుతూ సీఐ రాజశేఖర్ రాజు, కోరుట్ల, కథలాపూర్ ఎస్‌ఐలు కృష్ణకుమార్, అరిఫ్ అలీఖాన్ నిందితుల వివరాలను వెల్లడించారు. కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన దువాల్ల గంగాదర్ అను వ్యక్తి కొన్ని రోజులుగా పలువురిని గల్ఫ్ దేశాలకు పంపిస్తూ డబ్బులు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన ఓ మహిళను గల్ఫ్ దేశానికి పంపించగా అక్కడ మోసం జరిగినట్లు గ్రహించిన మహిళ స్వదేశానికి తిరగి వచ్చింది. తిరిగి గంగాధర్‌కు పరిచయమైన దొబ్బల బాబు అను వ్యక్తి సహాయంతో మరోమారు గల్ఫ్ దేశానికి వెళ్లింది. అక్కడ మరోమారు మోసానికి గురైనట్లు గ్రహించిన సదరు మహిళ కోరుట్ల పోలీసులను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కోరుట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ఈ నేపథ్యంలో మోసానికి పాల్పడుతున్న కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన దువాల్ల గంగాధర్, దిబ్బల బాబులపై కేసు నమోదు చేశారు. కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఇద్దరి నిందితుల అరెస్టును చూయించారు. కేసు పరిశోధనలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల, కథలాపూర్ ఎస్‌ఐలు కృష్ణకుమార్, అరిఫ్ అలీఖాన్‌లను కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు అభినందించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఎత్తిపోతల ద్వారా ఎస్సారెస్పీకి పునరుజ్జీవం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కొద్ది సంవత్సరాలుగా వట్టిపోతున్నది. గలగలా పారే గోదావరి ఈ ప్రాజెక్టు కాలువల ద్వారా తమ పంటపొలాలకు చేరి సిరులు పండిస్తాయని భావించిన రైతులు ఆయకట్టుకు నీరందక అప్పులపాలవుతున్నారు. ప్రాజెక్టును ప్రారంభించి యాభై ఏళ్లు పూర్తయినా ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందడం లేదు. నిర్దేశిత ఆయకట్టుకు నీరందకుండానే ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 112 టీఎంసీల నుంచి 90 టీఎంసీలకు, చివరకు 80 టీఎంసీలకు పడిపోయింది.



● వరద కాలువే కీలకం..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండిన సందర్భాల్లో వరద నీటిని వృథాగా పోనివ్వకుండా మధ్య, దిగువ మానేరులకు తరలించడానికి ఉద్దేశించి తవ్విన వరదకాలువ ద్వారా దశాబ్ధంలో మూడుసార్లు మినహా నీరు వదిలింది లేదు. వట్టిపోతున్న శ్రీరాంసాగర్‌కు వరద కాలువే ఇప్పుడు జలకళను సంతరింపజేసి పునర్జీవాన్ని ఇవ్వనున్నది. శ్రీరాంసాగర్‌కు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు దిగువన ఉన్న గోదావరి జలాలను వినియోగించుకొని తెలంగాణ జిల్లాలన్నింటిని సస్యశ్యామలం చేయాలనే ప్రభుత్వ లక్ష్యం నుంచి రూపుదిద్దుకున్న ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ ఇప్పుడు మరో కొత్త ఆలోచనకు పురుడు పోసి శ్రీరాంసాగర్‌కు జలకళను తీసుకువస్తున్నది. వృథాగా ఉన్న వరద కాలువను ఉపయోగించుకొని ఎస్సారెస్పీకి దిగువ నీటిని మళ్లించి దానికి పునర్జీవం చేయడం ద్వారా 9 లక్షల 73 వేల ఎకరాలకు సాగునీరందివ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది.

● కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్

కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని అన్నారం, సుందిల్ల, ఎల్లంపల్లి బ్యారేజీల ద్వారా రివర్స్ పంపింగ్ విధానంలో తీసుకొని వచ్చి వరద కాలువలో వేసి మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాంలతోపాటు మల్లన్నసాగర్, తదితర రిజర్వాయర్లను నింపాలని తొలుత భావించారు. ఆ తర్వాత ఇదే వరద కాలువ ద్వారా రివర్స్ పంపింగ్ విధానంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా నీరును తీసుకవెళ్లవచ్చుకదా అనే ఆలోచనకు వచ్చారు. నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు పలు విడతలుగా ఎస్సారెస్పీ, కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి, ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎల్లంపల్లి ద్వారా వరదకాలువలోకి రోజుకు రెండు టీఎంసీల చొప్పున ఎత్తిపోయనున్న నీటి నుంచి ఒక టీఎంసీని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలించాలని తలపెట్టారు.

● ఎల్లంపల్లి నుంచి వచ్చే నీరు ఎస్సారెస్పీ వరద కాలువలో 102వ కిలో మీటర్ వద్ద కలుపుతారు. దీని నుంచి మిడ్ మానేరుకు గ్రావిటీ ద్వారా నీరు వెళ్తుంది. ఈ పాయింట్ వద్దే ఇదివరకే క్రాస్ రెగ్యులేటర్ ఉంది.

● దీనిపైన 99వ కిలోమీటర్ వద్ద పంపుహౌస్‌ను నిర్మించి 250 క్యూమెక్స్(8828.6 క్యూసెక్కులు) నీటిని 10 మీటర్ల మేర లిఫ్టు చేస్తారు. ఆ తర్వాత మరో రెండు దశల్లో ఎత్తిపోతలు చేపట్టి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలిస్తారు.

● వరద కాలువ 102వ కిలో మీటర్ నుంచి 33 మీటర్ల ఎత్తున నీటిని లిఫ్టు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం మూడు చోట్ల ఎత్తిపోతల పథకాలు చేపట్టడానికి 1061 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా వేశారు. ఇందుకోసం 156 మెగావాట్ల విద్యుత్ కూడా అవసరమవుతుంది.

● మూడు పంపుహౌస్‌లలో 6.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది పంపుల చొప్పున అమర్చి పైకి నీటిని తరలిస్తారు.

● వరద కాలువ 68వ కిలోమీటర్ వద్ద, 34వ కిలోమీటర్ వద్ద, 0.10 కిలోమీటర్ వద్ద మూడు పంపుహౌస్‌లను నిర్మించి రోజుకు ఒక టీఎంసీ నీటిచొప్పున 60 రోజుల్లో 60 టీఎంసీల నీరును శ్రీరాంసాగర్ లో ఎత్తిపోస్తారు.

● పది నెలల కాలంలో పూర్తి చేసి 2018 వర్షాకాలంలో ఎస్సారెస్పీకి జలకళ తీసుకువచ్చి ఆయకట్టు మొత్తానికి నీరందించాలని ప్రభు త్వం భావిస్తున్నది. 1,061 కోట్లతో నిర్మించనున్న పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు.

● రేపు శంకుస్థాపన

ఈ పునర్జీవ ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 10న శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా పోచంపాడ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రాజెక్టు పునర్జీవ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి కూడా ఈ సభకు రైతులను తరలించేందుకు ఆయా జిల్లాల మంత్రులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.

● ఉమ్మడి జిల్లాకు వరం...

ఎస్సారెస్పీ పునర్జీవ ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అత్యధిక లబ్ధి చేకూరనున్నది. కాకతీయ కాలువ కింద 9 లక్షల పైచిలుకు ఎకరాల ఆయకట్టు ఉండగా 5 లక్షల 73 వేల ఎకరాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రైతులవే. వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టు మరో 3.25 లక్షల ఎకరాలు ఉంటుంది. కాకతీయ కాలువ ఆధునీకరణ, కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ నింపడం ద్వారా రెండు పంటలకు నీరందుతుందనే ధీమా జిల్లా రైతుల్లో వ్యక్తమవుతున్నది.

● కాకతీయ కాలువ ఆధునికీకరణకు రూ. వెయ్యి కోట్లు

మరోవైపు ధ్వంసమైపోయిన శ్రీరాంసాగర్ కాలువలను ఆధునీకరించడానికి ప్రధానంగా ప్రాజెక్టు దిగువ నుంచి ప్రారంభమయ్యే కాకతీయ కాలువ ఆధునికీకరణకు వెయ్యి కోట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ కాలువ కింద కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఆయకట్టు ఉన్నందువల్ల ఆ ఆయకట్టు మొత్తానికి చివరి వరకు నీరందే అవకాశం కలుగుతుంది. శ్రీరాంసాగర్‌కు ఎగువన బాబ్లీతోపాటు మరో 50కిపైగా ఆనకట్టలు నిర్మించడంతో ప్రతిఏటా 30 నుంచి 40, 50 టీఎంసీలకు మించి నీరు వచ్చి చేరడం లేదు. దీంతో ప్రతిఏటా ఎస్సారెస్పీ నిర్దేశిత ఆయకట్టులో సగం కూడా సాగులోకి రావడం లేదు. శ్రీరాంసాగర్ పునర్జీవ ప్రాజెక్టుతో 60 రోజుల్లో 60 టీఎంసీల నీరు రివర్స్ పంపింగ్ చేయడం ద్వారా ప్రాజెక్టు ఎప్పుడూ నిండుగా ఉంటుంది. దీంతో నిర్దేశిత ఆయకట్టు మొత్తానికి నీరందే అవకాశం కలుగుతుంది.

నేరెళ్ల బాధితులకు అండగా ఉంటాం: మంత్రి కేటీఆర్



బాధితుడితో మాట్లాడుతున్న కేటీఆర్

వేములవాడ: నేరెళ్ల బాధితులకు అండగా ఉంటామని, ఈ సంఘటన జరగడం దురదృష్టకరం, బాధాకరమని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన అనంతరం సంగీత నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేరెళ్ల లాంటి సంఘటన జరగాలని ఎవరూ కోరుకోరని, ఇలాంటి ఘటనలను టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు. క్షణికావేశంలో జరిగిన ఘటనలో లారీలను తగులబెట్టారని, ఇదే క్ర మం లో పోలీసులు కేసులు పెట్టారని అన్నారు. యాభై ఏళ్ల కాలంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చిందో తాము అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో అంతకుమించిన ఆదాయం వచ్చిందని, అలాంటప్పుడు ఇసుక మాఫియా అని ఎలా అంటారని ప్రశ్నించారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లో నీటిని నిల్వ చేయడానికి వీలుగా ఇసుకను ఖాళీ చేయిస్తున్నామని, నీళ్లు నిల్వ ఉంచితే ఇసుక తీయడం సాధ్యం కాదని అన్నారు. ఇసుక వాహనాల రద్దీ పెరిగిందని, ప్రమాదాలు జరుగుతున్న మాట వాస్తవమని అన్నారు. క్షణికావేశంలో లారీలను తగలబెట్టిన క్ర మంలో పోలీసులు కేసులు పెట్టారని, వారిలో దళితులు, ఎస్టీలు, బీసీలు, ఉన్నారని, ఇందులో దళిత కోణం, ఇసుక కోణం అంతకంటే లేదని అన్నారు. బాధితులతో మాట్లాడినపుడు వారెవ్వరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కానీ, దళితులకు సంబంధించిన సమస్యగా మాట్లాడలేదని, పోలీసులు తమను హింసించారని, ఆ అధికారం వారికి ఎవరు ఇచ్చారని అడిగారన్నారు. ఈ ఘటనపై డీఐజీతో విచారణ జరుగుతుందని, నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వారికి చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉంటామన్నారు. అన్ని పార్టీల నాయకులు వచ్చి విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారని, వారు దుమ్మెత్తిపోసినా వారి తిట్లు ఎప్పుడూ దీవేనలగానే భావిస్తామన్నారు. నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం తరుపున మెరుగైన వైద్యం అందించడానికి అభ్యంతరం లేదని, హైదరాబాద్ తీసుకవెళ్లి వైద్య సేవలు అందించడానికి, అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకునేవిధంగా వారి న్యాయవాదులతో మాట్లాడుతామని మంత్రి కేటీఆర్ అన్నారు. జరగని తప్పును తప్పుగా చిత్రీకరించవద్దని మీడియాకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించి మళ్లీ మాకే ఓటు వేయాలని కోరే కుసంస్కారం తనకులేదన్నారు. సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ పాల్గొన్నారు.

'పొన్నం' దీక్ష భగ్నం...

ఆంధ్రజ్యోతి, ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం వేకువ జామున పోలీసులు భగ్నం చేశారు. ఆనంతరం ఆయనను ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఆసుపత్రిలో చేర్పించినా తన దీక్షను కొనసాగిస్తానని ఎట్టి పరిస్థితుల్లోనూ దీక్షను విరమించేది లేదని పొన్నం చికిత్స తీసుకోవడానికి నిరాకరించాడు. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఈ ఆందోళనను ఇతర రూపాల్లో మరింత ఉధృతంగా చేసేందుకు జిల్లా కాంగ్రెస్ బాధ్యత తీసుకుంటుందని ఆరోగ్యం కాపాడుకొని మెడికల్ కాలేజి సాధించే వరకు పోరాటం కొనసాగించడానికి చికిత్స చేయించుకోవాలని సూచించారు. దీంతో పొన్నం ప్రభాకర్ చికిత్సకు అంగీకరించడంతో ఉదయం 10 గంటలకు ఆయనకు సెలైన్ ఎక్కించడం ప్రారంభించారు. మంగళవారం తెల్లవారు జామున పొన్నం ప్రభాకర్‌కు నిమ్స్ వైద్య బృందం పరీక్షలు నిర్వహించింది. ఆయన షుగర్ లెవల్ పడిపోవడంతో ఆరోగ్యం దిగజారిపోతున్నదని కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో పోలీసులు ఉదయం 3.30నిమిషాలకు దీక్ష శిబిరానికి చేరుకుని చుట్టు ముట్టారు. ఈ సమయంలో కార్యకర్తలకు పోలీసులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఆనంతరం దీక్ష శిబిరం వెనకనుంచి ఒక్కసారిగా పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు చుట్టు ముట్టి అప్పటికే సిద్ధం చేసిన ఇంటర్ సెప్టర్ వాహనం ద్వారా 4.40కు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొదట వైద్యానికి నిరాకరించిన పొన్నం ప్రభాకర్ అనంతరం వైద్యులు పార్టీ నేతల సూచనల మేరకు వైద్య చికిత్సలకు అంగీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందిస్తున్నారు. పొన్నం ప్రభాకర్‌ను టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి తరలివచ్చినా అతన్ని చూసేందుకు ఎవరిని అనుమతించలేదు.





దీక్ష భగ్నం చేసేందుకు వచ్చిన పోలీసులతో నాయకులు వాగ్వావాదం, పొన్నం ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న కోదండరాం

● జిల్లావ్యాప్తంగా ఆందోళనలు...

ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పొన్నం ప్రభాకర్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించి దీక్షను భగ్నం చేయడాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పాటించారు. నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో రాస్తారోకో నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్ వద్ద కూడా కాంగ్రెస్ ధర్నా నిర్వహించి అనంతరం రాస్తారోకో చేసింది. రామడుగులో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లోనే వారు నిరసన ప్రదర్శన చేశారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. గంగాధర మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల తరగతులను బహిష్కరింపజేసి ఆ తర్వాత ధర్నా నిర్వహించారు. చొప్పదండిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో జరిగింది. హుజూరాబాద్‌లో ఎన్ఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా, రాస్తారోకో చేయగా, శంకరపట్నం, కొత్తపల్లి, జమ్మికుంటలో కాంగ్రెస్ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. హుజూరాబాద్‌లో సీఎందిష్టిబొమ్మను దహనం చేశారు. వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రామడుగులో మోకాళ్లపై నడుస్తూ నిరసన తెలిపారు.

స్కాలర్‌షిప్ కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

● షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి జిల్లా అధికారి రాజేశ్వరి

సిరిసిల్ల టౌన్ : న్యూ స్కీం, రాజీవ్ విద్యా దీవెన ఫ్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు పొందడానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని మంగళవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి జిల్లా అధికారి ఈ రాజేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2017-18 విద్యా సంవత్సరానికిగాను ఫ్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు న్యూ స్కీం (5 నుంచి 8వ తరగతి వరకు), రాజీవ్ విద్యాదీవెన (9వ తరగతి నుంచి 10వ తరగతి వరకు) మంజూరు కోసం జిల్లాలోని మండల పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, మున్సిపాలిటి, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న ఎస్‌ఎస్సీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. గత సంవత్సరం స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థినీ విద్యార్థులు రెన్యూవల్ చేసుకోవాలని అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు కులం, ఆదాయం, ఆధార్‌కార్డు ధ్రువీకరణ పత్రాలతో పాటు బ్యాంక్ ఖాతా బుక్, రెండు ఫొటోలతో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని జాతీయ బ్యాంక్‌లో ఖాతా తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలలోపు ఉండాలని, ఆన్‌లైన్ నమోదు చేసిన తర్వాత హార్డ్ కాపీలను విద్యార్థులు వారి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించాలని.. అదేవిధంగా హార్డ్ కాపీలను సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారి పరిశీలించి ఫారాలపై కౌంటర్ సంతకం చేసి వాటిని మంజూరు నిమిత్తం జిల్లా కార్యాలయంలో అందించాలని కోరారు.

గడువు ముగిసిన ఎంప్లాయ్‌మెంట్ కార్డుల రెన్యూవల్ చేసుకోవాలి

సిరిసిల్ల రూరల్ : ఎంప్లాయ్‌మెంట్ కార్డుల గడువు ముగిసినా వాటిని తిరిగి రెన్యూవల్ చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య కోరారు. రాష్ట్ర ఉపాధి శిక్షణశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు 01.01.2000 నుంచి 31.7.2017 వరకు ఉన్న ఎంప్లాయ్‌మెంట్ కార్డుల గడువు ముగిసిన వాటిని రెన్యూవల్ చేసుకోవాలని.. ఈ అవకాశాన్ని నిరుద్యోగ, యువతీ యువకులు సద్వినియోగించుకోవాలని కోరారు. రెన్యూవల్ కోసం ఒరిజినల్ ఎంప్లాయ్‌మెంట్ కార్డు, ఎస్ఎస్‌సీ మెమోతోపాటు అన్ని విద్యార్హతలకు సంబంధించిన మోమోలు కుల ధ్రువీకరణ పత్రాలతో పట్టణంలోని శివనగర్ సీడీఎస్ భవనంలోని ఉపాధి కల్పన కార్యాలయంలో పనిదినాల్లో వచ్చి రెన్యూవల్ చేసుకోవాలి. ఈ అవకాశం డిసెంబర్ 31 వరకు ఉంటుందని మల్లయ్య తెలిపారు.

మరోమారు ఉత్తమ గ్రామ పంచాయతీగా చందుర్తి

చందుర్తి : చందుర్తి గ్రామ పంచాయతీ మరోమారు జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. 2015 మార్చి 7న కేంద్ర అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి పనులతో పాటు వివిధ కమిటీల పనులను పరిశీలించారు. మొదటిసారిగా జాతీయస్థాయిలో 2013-14 సంవత్సరానికి గాను రాజీవ్‌గాంధీ పంచాయతీ స్వశక్తికరన్ అభియాన్ పురస్కార్ అవార్డును, రెండోసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా, మూడోసారి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో స్టేట్ బెస్ట్ అవార్డుకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైంది. 2014-15 సంవత్సరంలో వందశాతం నల్లా బిల్లులు, ఇంటి పన్నుల వసూళ్లు పూర్తయ్యాయి. ఇదే సంవత్సరానికిగాను రాజీవ్‌గాంధీ పంచాయతీ స్వశక్తికరన్ అభియాన్ పురస్కార్‌తోపాటు రూ.4 లక్షల నగదును అందుకున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికై సికింద్రాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో సర్పంచ్ గొట్టె ప్రభాకర్‌కు రూ.1 లక్ష 116 చెక్కుతో పాటు మెమోంటోను అందజేసి ముఖ్యమంత్రి కేసీఆర్ శాలువాతో సత్కరించారు. చందుర్తి మండలకేంద్రంలో 2014-15 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా భారతదేశంలోని పది రాష్ట్రాల నుండి ఒక్కో గ్రామాన్ని స్టేట్ బెస్ట్ అవార్డుకు ఎంపిక చేశారు. ఫిబ్రవరి 2న ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి వీరేంద్రసింగ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. నాలుగోసారి జాతీయ స్థాయిలో రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. ఏప్రిల్ 24న జార్ఖండ్ రాష్ట్రంలోని జంషడ్‌పూర్‌లో కేంద్రమంత్రి చేతుల మీదుగా సర్పంచ్ గొట్టె ప్రభాకర్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామ సభ ఉత్తమ అవార్డుతో పాటు రూ. 10 లక్షల నగదు నజరానా అందుకున్నారు. చందుర్తి గ్రామపంచాయతీలో 12 గ్రామసభల్లో 13వ, 14వ ఆర్థిక సంఘం నిధులతో పాటు బీఆర్‌జీఎఫ్ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులపై గ్రామసభలలో చర్చించడంతో పాటు గ్రామంలో వందశాతం వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్‌లను అందజేయడంతో రాష్ట్రీయ గౌరవ్ పురస్కారానికి జాతీయస్థాయిలో ఎంపికైంది. కాగా అకాడమీ ఆఫ్ గ్రాస్‌రూట్స్ స్టడీస్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరోమారు చందుర్తి గ్రామ పంచాయతీని 15వ రాజీవ్‌గాంధీ మెమోరియల్ లెక్చర్ అండ్ రాజీవ్‌గాంధీ నేషనల్ అవార్డ్స్ 2016కు ఎంపిక చేసింది. ఈనెల 20న తిరుపతిలో ఈ అవార్డును సర్పంచ్ గొట్టె ప్రభాకర్ అందుకోనున్నారు.

రెండేళ్లలో అంతర్జాతీయ డ్రైవింగ్ శిక్షణ కేంద్రం సిద్ధం

సిరిసిల్ల రూరల్ : అంతర్జాతీయ మోటార్ డ్రైవింగ్ శిక్షణ కేంద్రం రెండేళ్లలో సిద్ధమై వినియోగంలోకి వస్తుందని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సతీష్ అన్నారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి శివారులో రూ 50 కోట్లతో నిర్మిస్తున్న అంతర్జాతీయ మోటర్ డ్రైవింగ్ శిక్షణ కేంద్రం పనులను మంగళవారం ఆర్ అండ్‌బీ ఎస్ఈ సతీష్ పరిశీలించారు. మొదటి విడతలో రూ 12 కోట్లతో శిక్షణ తరగతుల భవనాలతో పాటు డ్రైవింగ్‌కు అనుగుణంగా ఉండే రోడ్ల నిర్మాణాలను చేపిస్తున్నామన్నారు. వీటితో పాటు మిగతా భవనాలు కూడా రెండేళ్లలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ప్రసాద్‌రావును ఆదేశించినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిర్మాణ పనులను వార వారం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈఈ విఘ్నేశ్వర్‌రెడ్డి, డీఈఈ కిషన్‌రావు, ఏఈ సురేందర్‌రెడ్డి, ప్రసాద్‌రావులు పాల్గొన్నారు.

కొలిక్కి వస్తున్న 'నేరెళ్ల' కథ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : నేరెళ్ల ఘటనపై పోలీస్ చర్య... జాతీయ సమస్యగా మారి తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. జిల్లాలోని నేరెళ్ల శివారులో లారీల దగ్ధంలో 12 మందిపై కేసులు నమోదు చేసి 8 మందిని పోలీసులు తీసుకవెళ్లి థర్డ్‌డిగ్రీ, చిత్రహింసలకు గురి చేశారనే వార్త రాష్ట్ర రాజకీయాలను కుదిపేసింది. అన్ని రాజకీయ ప్రతిపక్షాలు ప్రజాసంఘాలను కదిలించింది. బాధిత కుటుంబాలకు అండగా దాదాపు 36 రోజులుగా బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ, జేఏసీ, మానవహక్కుల సంఘాలు, దళిత సంఘాలతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు సైతం నేరెళ్ల గ్రామానికి వచ్చి బాధితులకు అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన మాజీ పార్లమెంట్ స్పీకర్ మీరాకుమార్, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రులు, టీడీపీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు మాజీ మంత్రులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కొందండరాం, పౌరహక్కుల సంఘం ప్రతినిధి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగతో అనేక మంది ప్రజాసంఘాల నేతలు పరామర్శించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు నేరెళ్లలో విచారణ జరిపారు. దీనిపై హైకోర్టు, మానవ హక్కుల కమిషన్ విచారణకు స్వీకరించి ప్రభుత్వానికి నోటీసులు కూడా జారీచేసింది. మరోవైపు పోలీసులు ప్రభుత్వం ప్రతిపక్షాలకు ఎదురుదాడికి పూనుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిలు నేరెళ్ల ఘటనపై బాధితుల పక్షాన పరామర్శించకపోవడంతో సమస్య తీవ్రరూపం దాల్చింది. ప్రతిపక్షాలకు అస్త్రంగా బాధితుల బాధలు మారాయి. ఈ క్రమంలోనే టీడీపీ, దళిత సంఘాలు భారీ బహిరంగ సభలకు కూడా సిద్ధమయ్యారు. ఈ క్రమంలో జిల్లాలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా ప్రతిపక్షాలకు కౌంటర్‌లు ఇస్తూ మాట్లాడుతున్నారు. దీంతో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. దీనికి తెరదించుతూ సిరిసిల్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కే తారకరామారావు బెయిల్‌పై విడుదలై కోర్టు షరతుల వల్ల వేములవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి సంఘటన వివరాలను తెలుసుకున్నారు. మంత్రి ముందు కూడా బాధితులు పోలీసులకు మమ్మల్ని హింసించే అధికారం ఎవరూ ఇచ్చారని ప్రశ్నించారు. దీనికి మంత్రి స్పందించారు. డీఐజీ విచారణ నివేదిక రావడంతోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధితులకు పూర్తిగా టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి భరోసా కల్పించారు. దాదాపు నెలరోజులుగా నేరెళ్ల ఘటనతో అట్టుడికిపోతున్న క్రమంలో మంత్రి చొరవ తీసుకొని బాధితులను పరామర్శించడంతో ఈ ఉద్రిక్తతలకు ఇక తెరపడినట్టే కనిపిస్తోంది. మంత్రి కేటీఆర్ చెప్పినట్టు డీఐజీ నివేదిక రాగానే పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



సిరిసిల్లలో బాధితులకు అండగా నాయకుల రాస్తారోకో (ఫైల్), బాధితులను పరామర్శిస్తున్న ఎస్సీ కమిషన్ సభ్యులు(ఫైల్)

నేరెళ్ల బాధితులకు మంత్రి పరామర్శ

● మమ్మల్ని హింసించే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు..? ● మంత్రిని ప్రశ్నించిన నేరెళ్ల బాధితులు

వేములవాడ : నేరెళ్ల బాధితులను రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కే.తారాకరామారావు మంగళవారం పరామర్శించారు. నేరెళ్ల ఇసుక లారీ దహనం ఘటనలో కేసు నమోదై జైలుకు వెళ్లి కండీషన్ బెయిలుపై విడుదలైన పెంట బానయ్య, పసుల ఈశ్వర్‌కుమార్, చెప్యాల బాలరాజు, గందం గోపాల్, కోల హరీశ్, బత్తుల మహేశ్‌లు వేములవాడ పట్టణంలోని డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నేరెళ్ల ఘటనపై అన్ని రాజకీయ పార్టీలు అధికార టీఆర్ఎస్‌ను, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను టార్గెట్‌గా చేసుకొని విమర్శనాస్త్రాలు సంధిస్తుండడంతో మంత్రి కేటీఆర్ స్వయంగా రంగంలోకి దిగారు. ఈ మేరకు వేములవాడలోని ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారు. సంఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మంత్రితో తమ గోడు వెళ్లబోసుకున్నారు. పోలీసులు దారుణంగా హింసించారని, తమను చిత్రహింసలకు గురిచేసే అధికారం పోలీసులకు ఎవరు ఇచ్చారని మంత్రిని నిలదీశారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి చనిపోయిన బాధ, ఆవేశంలో కొందరు లారీలను తగలబెట్టారని, ఈ ఘటనతో తమకు సంబంధం లేకపోయినా పోలీసులు కక్షపూరితంగా వ్యవహరించి రాత్రి పూట పట్టుకువచ్చి చిత్రహింసలకు గురిచేశారని, కరెంటు షాకులు పెట్టారని, మర్మాంగాలపై గాయపరిచారని మంత్రి కేటీఆర్‌తో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ జరిగిన ఘటన దురదృష్టకరమని, మొత్తం వ్యవహారంపై డీఐజీ విచారణ జరుపుతున్నారని, విచారణ నివేదిక అందగానే చర్యలు తీసుకుంటామని, బాధితులందరికీ అన్ని విధాలుగా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వెంట ఉన్నారు.


ఆసుపత్రికి వస్తున్న మంత్రి కేటీఆర్

ఆసుపత్రి వద్ద హైడ్రామా

● మీడియాను అనుమతించని పోలీసులు

మంత్రి కేటీఆర్ వేములవాడ పర్యటన సందర్భంగా ఆసుపత్రి వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. నేరెళ్ల బాధితులను మంత్రి కేటీఆర్ మంగళవారం వేములవాడలోని ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ క్రమంలో మంత్రి పర్యటనను గోప్యంగా ఉంచేందుకు ఇటు అధికారులు, అటు అధికార పార్టీ నాయకులు నానా తంటాలు పడ్డారు. సహజంగా మంత్రి పర్యటన సమయంలో ముందుగా మీడియాకు సమాచారం అందించే నాయకులు, అధికారులు జాతీయ స్థాయిలో వివాదాస్పదంగా మారిన నేరెళ్ల ఘటనలో బాధితులను పరామర్శించే వ్యవహారాన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు బాధితులకు బీజేపీతోపాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు అన్నాయి. మంత్రి పర్యటన విషయం లీకైతే బాధితులను ఆసుపత్రి నుంచి ఇతర పార్టీలు తరలించవచ్చన్న అనుమానంతో రహస్యంగా ఉంచేందుకు యత్నించారు.

ఇదిలా ఉండగా, మంత్రి బాధితులను పరామర్శించే సమయంలో అక్కడికి మీడియా చేరుకోకుండా పోలీసులు అడ్డుకున్నారు. బాధితులతో మంత్రి వ్యక్తిగతంగా మాట్లాడుతారని, మీడియాను అనుమతించవద్దంటూ పైస్థాయిలో తమకు ఆదేశాలు ఉన్నాయని పోలీసులు ప్రతినిధులకు స్పష్టం చేస్తూ మీడియాను అనుమతించలేదు. బాధితులను పరామర్శించే ఫొటోలు తీయడానికి సైతం అనుమతించలేదు. అయితే అధికార పార్టీకి అనుబంధమైన ఓ పత్రికా విలేకరిని అనుమతించడం, పలువురు టీఆర్ఎస్ నేతలను అనుమతించడం పట్ల స్థానిక విలేకరులు ప్రశ్నించారు. ఆందోళనకు దిగే యత్నం చేయడంతో పోలీసులు ఎట్టకేలకు వారిని బయటకు పంపించారు. బాధితులను పరామర్శించే సమయంలో మీడియాను అనుమంతించకపోవడం వెనుక మతలబు ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది.

వేగవంతం కానున్న విచారణ

● బాధితులను విచారించనున్న డీఐజీ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల/వేములవాడ : నేరెళ్ల ఘటనపై విచారణ వేగవంతం కానుంది. ఇసుక లారీలు దహనం చేసిన ఘటనలో నేరెళ్లకు చెందిన ఎనిమిది మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. అయితే పోలీసులు దారుణంగా చిత్రహింసలకు గురిచేశారని, కరెంటు షాకులు పెట్టి కోలుకోలేనంతగా కొట్టారని బాధితుల కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ క్రమంలో నేరెళ్ల ఘటనపై ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలతో పాటు దళిత సంఘాలు, పౌరహక్కుల సంఘాలు స్పందించి ఆందోళనను ఉధృతం చేశాయి. దీంతో నేరెళ్ల ఘటనపై డీఐజీని విచారణ అధికారిగా నియమించారు. మంత్రి కేటీఆర్ మంగళవారం వేములవాడ చేరుకొని బాధితులను పరామర్శించి న్యాయం చేస్తానని, చిత్రహింసలకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మరోవైపు ఈ ఘటనపై విచారణ వేగవంతం చేయాలని మంత్రి కేటీఆర్ సూచించినట్లు సమాచారం. ఈ మేరకు విచారణాధికారిగా ఉన్న డీఐజీ నేడో, రేపో వేములవాడకు చేరుకుని బాధితులను విచారించనున్నట్లు తెలిసింది. డీఐజీ నివేదిక రావడంతో చర్యలు తీసుకోవడం తథ్యమనే ప్రచారం సాగుతోంది.

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.



అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె దిడ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR INORBIT MALL ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR RK COMPLEX ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR CENTRAL MALL సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR FROUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX GVK జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX M.P. Mall ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
BIG Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis KUKATPALLY మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - MALKAJGIRI CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN CINEMAS ATTAPUR ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN CINEMAS శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC CINEMAS ప్రతీమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
SVC CINEMAS **సంగీత** 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరాములు 70 ఎ/సి - మూసాపేట
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
శివ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
SVR శివశక్తి 70 ఎంఎం - కాప్రా
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
BR హైటెక్ 70 ఎంఎం - మాదాపూర్
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు
సాయిరాజా 70 ఎంఎం - ముషీరాబాద్
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ
కృష్ణ సినిమా ఎంఎం ఎ/సి - నాగారం
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా 70 ఎ/సి - ఆలియాబాద్
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - మహేశ్వరం
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,11.45,2.30,5.15,8.00,10.00,10.45
PVR ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR బంజారాహిల్స్ - 12.45,7.35,11.00
PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

Cinemax అమీర్‌పేట్ 10.40,1.30,4.30,7.30
Cinemax శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis 1.30,7.15,10.45
Cinépolis సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI 11.00,1.50,4.40,7.40,10.40
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T ఎ/సి - 2.00,6.00,9.00
INOX జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX 1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ – వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విమల్ - బాల్‌నగర్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
